కేసీఆర్‌ను విమర్శించడమే మీ పనా రేవంత్ గారూ: ఎమ్మెల్యే సబిత




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

మంత్రి కొండ సురేఖకు నాంపల్లి కోర్టు లీగల్ నోటీసులు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 286 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శుక్రవారం 11 అక్టోబర్ 2024



## ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాలి

### మంత్రులతో సమీక్షలో సీఎం సూచన

**హైదరాబాద్,అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదాయ సమీకరణపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇవాళ తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఆదాయ సమీకరణాలకు ఉన్న అవకాశాలను సీఎం ఆరా తీశారు. కేసీఆర్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పులు మోపిందని, అప్పటి అప్పులకు వడ్డీలుకట్టేందుకే రాష్ట్ర ఖజానాలో మెజార్టీ వాటా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఓ వైపు ఆదాయ మార్గాలు తగ్గుతుంటే అప్పుల భారం పెరుగుతుంటడంతో ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు ఈ సమీక్షలో సీఎం చర్చించారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలకు ఎక్కడా ఆర్థిక పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచిం చినట్టు సమాచారం. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో సీఎం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**హైదరాబాద్,అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబురాలు చేసుకుంటున్నారు. మహిళలంతా తీరొక్క పువ్వులతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. బతుకమ్మ సంబురాలతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలు వెలుగులీనుతున్నాయి. వందలాది మంది మహిళలు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అంటూ ఆడిపాడుతున్నారు.వేలాది మంది మహిళలతో హనుమకొండ పద్మాక్షి అమ్మవారి గుండం కిక్కిరిసిపోయింది. వికారాబాద్ జిల్లా తాండూరులో మహిళలు భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. కరీంనగర్, నల్గొండ, అదిలాబాద్ తదితర జిల్లాల్లో బతుకమ్మ సంబరాలు కోలాహలంగా సాగుతున్నాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఈ సంబురాలు నేటితో ముగియనున్నాయి.

## పేదలకు మోదీ దసరా కానుక..

- ఆ పథకం మరో నాలుగేళ్ల పొడిగింపు



**న్యూఢిల్లీ,అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో మూడు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచిత బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో నాలుగేళ్ల పొడిగించాలని నిర్ణయించింది. ఉచిత బియ్యం పథకం డిసెంబరు 2028 వరకు అమలు చేయనున్నారు. దేశంలో పోషకాహార లోపాన్ని నివారించడంలో భాగంగా పీఎంజేకేఏవైతో పాటు సంబంధిత పథకాలను పొడిగించింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది.

## గ్రూప్-1 పరీక్షలకు వర్గీకరణ వర్తింపచేయాలి

- అప్పుడే సీఎం రేవంత్‌ను నమ్ముతాం: మందకృష్ణ




## కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా



**హైదరాబాద్,అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఆయన తరఫు న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు దీనికి సంబంధించిన పిటిషన్ దాఖలు చేశారు. భారాస నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు. ఇటీవల కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సినీరంగంలోని పలువురిని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు.కొండా సురేఖపై ఇప్పటికే ప్రముఖ సినీనటుడు నాగార్జున క్రిమినల్ పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

## ఎన్సీ శాసనసభాపక్షనేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవ ఎన్నిక..




## రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు..

- ముగిసిన అంత్యక్రియలు



**హైదరాబాద్,అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు ముగిశాయి. ముంబైలోని వర్లి శ్మశాన వాటికలో మహారాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించింది. కేంద్రం తరపున హెూంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. రతన్ టాటా ముంబైలోని బ్రీచ్ కాండీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఆయన వివరాలు 2లో

## తెలంగాణ, ఏపీ కేడర్ విభజనపై కేంద్రం కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ,అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమను తెలంగాణకు కేటాయించాలన్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది.ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతితో పాటు ఐపీఎస్‌లు అంజనీ కుమార్, అభిషేక్ మొహంతి తదితరులు తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారి అభ్యర్థనను కొట్టిపారేసిన కేంద్రం.. వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని తాజాగా ఆదేశించింది. వారిని తెలంగాణ నుంచి రిలీవ్ చేస్తూ డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 16లోగా ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. అలాగే ఏపీలో పని చేస్తున్న తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారులు ఎస్ఎస్ రావత్, అనంత్ రాము, సృజన, శివశంకర్ లోతేటిలను సైతం రిలీవ్ చేస్తూ డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో అధికారులను ఏపీ, తెలంగాణలకు కేంద్రం సర్దుబాటు చేసింది. అయితే వారిలో కొందరు మాత్రం అభ్యంతరాలను వ్యక్తం చేశారు. వివిధ కారణాలను చూపిస్తూ తమను తెలంగాణ కేడర్‌కు మార్చాలని కోరారు. ఇదే విషయంపై గతంలో క్యాట్‌ను కూడా ఆశ్రయించారు. వారి అభ్యర్థనను అంగీకరించిన క్యాట్.. వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. క్యాట్ తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్రం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.గత మార్చి నెలలో దీనిపై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు.. అభ్యర్థనలను మరోసారి పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశం ప్రకారం.. అభ్యంతరాల పరిశీలనకు విశ్రాంత ఐఏఎస్ అధికారి దీపక్‌ను నియమించింది. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం.. అధికారుల అభ్యర్థనలను తోసిపుచ్చుతూ తాజాగా నిర్ణయం తీసుకుంది.

## రతన్ టాటా భౌతికకాయానికి చంద్రబాబు నివాళి



**ముంబయి,అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** దిగ్గజ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ఏపీముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లోని పార్థివదేహం ఎదుట పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూప్ ఉన్నతాధికారులు, టాటా కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహోన్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు.ప్రజల సందర్శనార్థం రతన్ టాటా పార్థివ దేహాన్ని ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లో ఉంచారు. మరికాసేపట్లో రతన్ టాటా అంతిమయాత్ర ప్రారంభం కానుంది. ముంబయిలోని వర్లి శ్మశానవాటికలో అంత్య క్రియలు నిర్వహించనున్నారు. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# గౌడన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

- కాటమయ్య రక్ష కిట్ లను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని
- కాటమయ్య రక్షణ కవచం గీతా కార్మికులకు ఒక వరం
- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ చే కాటమయ్య రక్షణ కవచం విశ్లేషణ




**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు, వృత్తి అదారిత కుటుంబాలకు అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా బి సి సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ సోదరులకు కాటమయ్య రక్షా కిట్ లను పంపిణి చేశారు. పండుగ వేళ గౌడన్నలకు రక్ష కిట్ లను నా చేతుల మీదుగా పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న కిట్ వలన ప్రాణాపాయా స్థితుల నుంచి కాపాడటం చాలా ఆనందంగా ఉందన్నారు. గౌడ కులస్తులకు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హల్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాటమయ్య రక్షణ కవచం జిల్లా హెడ్ ట్రైనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాటమయ్య రక్షణ కవచం గీతా కార్మికులకు ఒక వరం అని ఈ సేఫ్టీ మోకును అందిస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సుదీర్ఘకాలంగా గీతా కార్మిక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వాటి పరిష్కార దిశగా ప్రభుత్వం చొరవచూపేలా సహకరించాలని ఆయన కోరారు. గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్,జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి,ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, కల గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ సలహాదారులు మోడం రాజేందర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడిన శాఖ అధికారి రామ్ రెడ్డి, గౌడ్ కుల నేతలు, నాయకులు, ఎక్సైజ్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి ఉదాయం నుంచే మహిళలు రకరకాల పూలతో అలంకరించి బతుకమ్మను పేర్చి సాయంకాలం అంద రూ కలసి పాటలు పాడుతూ బతుకమ్మను మానేరు రిజర్వాయర్‌లో నిమజ్జనం చేశారు రకరకాలైన రుచిక రమైన ప్రసాదాలు బతుకమ్మకు నివేదించి అందరికీ పంపిణీ చేసారు ఈ వేడుకలలో పరం కుశం విజయశ్రీ, తిరునగరి హైందవీ, ఇనుకోండ సరోజ, మాజీ ఎం పీ పీ సుదగోని శారద, గవ్వ పద్మ విజయ లక్ష్మి, జయశ్రీ,తేజ అనన్య,పారుపల్లి అంజలి,అనిత కేతిరెడ్డి కల్యాణి మొదలైన వారు పాల్గొన్నారు.

# తహసీల్దార్ల ఎన్నికల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

- అసోసియేషన్ వినతిని మన్నించిన ప్రభుత్వం

**హైదరాబాద్,అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ల ఎన్నికల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లు సొంత జిల్లాలకు వెళ్లే విధంగా అవకాశం కల్పిచాలని తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ (టిజిటిఏ) చేస్తున్న కృషి ఫలించింది. ఇప్పటికే ఇదే విషయమై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్‌ను పలుమార్లు టిజిటిఏ నేతలు కలిసి ఎన్నికల బదిలీలపై వినతిపత్రాలను అందజేశారు. ఇటీవల రెవెన్యూ మంత్రితో జరిగిన ముఖాముఖి సందర్భంగా ఇదే విషయాన్ని టిజిటిఏ బలంగా చెప్పింది. ఎట్టకేలకు బదిలీలకు సంబంధించిన ఐచ్ఛికాలను ఇచ్చుకోవాలని తహసీల్దార్లకు అవకాశం ఇస్తూ సిసిఎల్‌ఏ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు, మహిళా అధ్యక్షురాలు పి.రాధ, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్సింగ్ చౌహాన్ రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్‌కు ధన్యవాదాలు తెలిపారు. అర్హత, ఆసక్తి, అవకాశం ఉన్న ప్రతి తహసీల్దార్ బదిలీకి అవకాశం కల్పించాలని టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్సింగ్ చౌహాన్ కోరారు. ఎన్నికల బదిలీల విషయంలో ఇప్పటికే కొంత జాప్యం జరిగిందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఎన్నికల సమయంలో బదిలీ అయిన ప్రతి తహసీల్దార్ సొంత జిల్లాలకు వెళ్లే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ప్రతి ఒక తహసీల్దార్ బదిలీ అవకాశం కల్పించేందుకు టిజిటిఏ కృషి చేస్తుందన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# బోర్డు తిప్పేసిన సాఫ్ట్వేర్ కంపెనీ

**హైదరాబాద్,అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** మాదాపూర్‌లో ఉద్యోగాలు ఇస్తామని డబ్బులు వసూలు చేసి ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన ఆ సంస్థ పేరు సినార్జీ యూనివర్సల్ కంపెనీ. మాదాపూర్ కావూరి హిల్స్?లోని వివి చాంబర్స్ నాలుగో అంతస్తులో సినార్జీ యూనివర్సల్ కంపెనీ ఆఫీస్ ఉంది. ఉద్యోగాలు ఇస్తామని ఒక్కొక్కరి వద్ద నుంచి 3 లక్షల రూపాయలు వరకూ కంపెనీ యాజమాన్యం వసూలు చేసింది. ఆఫర్ లెటర్ చేతికిచ్చి వర్క్ ఫ్రం హోమ్ అని చెప్పి ఆరు నెలలు గడిపిన కంపెనీ యాజమాన్యం చివరకు ఇలా హ్యాండిచ్చింది. ఇలా సుమారు 500 మంది వద్ద నుంచి సినార్జీ యూనివర్సల్ కంపెనీ డబ్బులు వసూలు చేసింది. గత ఆరు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో కంపెనీ యాజమాన్యాన్ని ఉద్యోగులు ప్రశ్నించారు. కంపెనీకి ప్రాజెక్టులు లేవని ఉద్యోగులతో కంపెనీ యాజమాన్యం తెలిపింది. గత కొద్ది రోజుల నుంచి కంపెనీ యాజమాన్యం ఆఫీస్?కి రాకపోవడంతో మోసపోయామని ఉద్యోగులు ఆలస్యంగా గ్రహించారు. మోసపోయామని తెలుసుకొని మాదాపూర్ పోలీస్ స్టేషన్?లో ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. కంపెనీ చేసిన మోసం కోట్లలో ఉండడంతో ఇక్షచిలో (ఆర్థిక నేర విభాగం) ఫిర్యాదు చేయాలని మాదాపూర్ పోలీసులు బాధితులకు తెలిపారు.



# ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను తెలంగాణ నుండి పారద్రోలండి..!

- తెలంగాణ సినీ పరిశ్రమను నటినటులు, కళాకారులను కాపాడండి..
- మంత్రి కొండ సురేఖకు అండగా ఉంటాం..
- న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్



**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించి ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను పారద్రోలి తెలంగాణ వాదులను కాపాడాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేశబోయిన సాంబయ్య యాదవ్ అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కేంద్రం లో యాదవుల సమావేశం సామాజిక న్యాయ వేదిక గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు జున్ను సదానందం యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యే శబోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ప్రజలు ఎన్నో పోరాటాలు త్యాగాలు ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారు. విభజన సమయం లో ఉద్యోగులను ఆంధ్ర రాష్ట్రానికి పంపి నప్పటికీ ఆంధ్ర సినీ పరిశ్రమ పారిశ్రామికులు, విద్యా సంస్థలు, వ్యాపారులు కాంట్రాక్టర్లు ఇక్కడే తిష్ట వేసి తెలంగాణ వారి కష్టాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పుడు తెలంగాణ మంత్రి కొండా సురేఖ పై పరువు నష్టం అంటూ కోర్టులకు లాగడం తెలంగాణ ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ అవమాన పరుస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ తెలంగాణ సినీ పరిశ్రమ వాదులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయిందని, మన రాష్ట్ర సినీ పరిశ్రమను బ్రతికించు కోవాలంటే ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను రాష్ట్రం నుండి పారద్రోలి తెలంగాణ ప్రజలను సినీ పరిశ్రమ ను కళాకారులు కవులు రచయితలు కాపాడుకోవలసిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాలోని యాదవ ప్రముఖులు దేవన బోయిన కుమార్ యాదవ్, బొల్ల చంద్ర మౌళి యాదవ్, ఎల్పులా కన్నయ్య యాదవ్, కోరే రవి యాదవ్ మారబోయిన, రాములు యాదవ్, బొల్లా మురళి యాదవ్, మాధం సాగర్ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడే బతుకమ్మ సంబరాలు ?



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పుల్లెల జగన్ మోహన్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు తెలంగాణలో అన్ని పండుగలను పూలతో అలంకరించి జరుపుకుంటాము కానీ పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బతుకమ్మ అంటే కవితమ్మ, కవితమ్మ అంటే బతుకమ్మ అనే విధంగా ప్రచారం నిర్వహించి ఇప్పుడు బిఆర్ఎస్ అధికారం కోల్పోయినాక బతుకమ్మ పండుగ సంబరాల ప్రచారం గ్రామ గ్రామాన ఎందుకు నిర్వహించట్లేదని పుల్లెల జగన్మోహన్ ప్రశ్నించారు. ఢిల్లీలో అక్రమ సారా దందా కేసులో అరెస్టు ఐ జైలు శిక్ష అనుభవించి తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మంగరాపు అనిల్,రాపోలు నవీన్,బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర కనుకయ్య, వెంకట్ రెడ్డి, కాంతాల కరుణాకర్ రెడ్డి, బామాండ్ల నరేష్, బొడ్డు హరి కృష్ణ, బొడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు..






**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** సద్దుల బతుకమ్మ సంబురాలలో మహిళలు గురువారం ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ ఉత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున ఒకే చోట చేరి బతుకమ్మ ఆటపాటలతో పండుగ వైభవాన్ని చాటి చెప్పారు. తీరొక్క పూలతో ఆకట్టుకునేలా తయారుచేసిన బతుకమ్మల చుట్టూ చేరి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. హనుమకొండ నగరంలోని పద్మాక్షి దేవాలయం ముందు వేలాదిమంది మహిళలు బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్నారు. ఆటపాటల అనంతరం బతుకమ్మలను పద్మాక్షమ్మ గుండంలో నిమజ్జనం చేశారు. పద్మాక్షమ్మ దేవాలయం వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మహిళలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జవహర్ నగర్ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆచార, సంప్రదాయాలకు ప్రతీకమన ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే ఒకే ఒక్క పండుగ పూల తో కొలిచే పండుగ అదే సద్దుల బతుకమ్మ అని అన్నారు, ఈ సందర్బంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ సద్దుల బతుకమ్మ శు భాకాంక్షలు తెలియచేశారు.

# సద్దుల బతుకమ్మ వద్ద దాహార్తిని తీర్చిన లైన్స్ క్లబ్ సభ్యులు

- వీరి సేవలు అమోఘం అంటున్న మహిళలు



**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువువద్ద ఆడుతున్న సభ్యుల బతుకమ్మ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ప్రదేశంలో అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన 2000 లీటర్ల ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ కోశాధికారి లయన్ శంకర్ పి డి జి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, లయన్ వజి న పల్లి శ్రీనివాస లయన్ చంద్రమౌళి, లయన్ సోమ రాజశేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు వారందరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ తొరూర్ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** బతుకమ్మ..ఓ సంబురం..సంతోషం...తెలంగాణ సంస్కృతి సాం ప్రదాయాలకు ప్రతీక.... సగటు తెలంగాణ ఆడపడుచుకు ఇంత కంటే పెద్ద పండగ ఏదీ లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధం గా పూలను దేవతగా కొలిచే అరుదైన పండుగ. తీరొక్క పూలను తెచ్చి.. అందంగా పేర్చి.. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆటపా టలతో భక్తి శ్రద్ధలతో ప్రకృతిని, పూలను పూజించే గొప్ప పండు గ. గురు వారం బతుకమ్మ పండుగలో చివరి రోజు సద్దుల బతుక మ్మ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య స్వయంగా బతుకమ్మ ను పేర్చారు. తెలంగాణ ఆడపడు చులందరికి సద్దుల బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ సంతోషకరమైన వాతావ రణంలో పండుగ జరుపుకో వాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.



# రతన్ టాటా మృతితో ఆణిముత్యాన్ని కోల్పోయాం

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** పారిశ్రామిక దిగ్గజం, పద్మవిభూషణ్ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని,ఆయన మృతితో భారత సమాజం ఒక ఆణిముత్యాన్ని కోల్పోయిందని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. నీతి, నిజాయితీకి రతన్ మారుపేరు అని, విలువలకు కట్టుబడి వ్యాపారం చేస్తూ పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని ఎమ్మెల్యే కొనియాడారు. ఒక మనిషిలో బోలెడు మంచి లక్షణాలు కలిగి ఉండడం అరుదైన విషయమని, రతన్ టాటాకే ఇది సాధ్యపడిందని, రతన్ టాటా లో అరుదైన అసాధారణ వ్యక్తిత్వానికి, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. రతన్ టాటా తాత్వికత, దార్శనికత మనకు ఆదర్శమని పేర్కొంటూ ఆయన మృతి పట్ల డాక్టర్ కవ్వంపల్లి సంతాపం ప్రకటించారు.

# క్రికెట్ టోర్నమెంట్ రన్నర్స్, విజేతలకు బహుమతుల పంపిణీ





**కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా కమిటీ ఛైర్మన్ గొట్టె పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్, ఈ రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ షేక్ చాంద్ మజీద్ హాజరై రన్నర్స్, విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్, కమిటీ సభ్యులు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలి కార్మికులకు దుస్తుల పంపిణీ

**- సివిల్ సప్లై ఇన్చార్జి గంగాధరి రాజు**



**చిట్యాల, అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోధుమంలో పనిచేస్తున్న అమాలి కార్మికులకు దసరా కానుకగా దుస్తులు పంపిణీ చేసిన గోదాం ఇన్చార్జి గంగాధరి రాజు.ఇన్చార్జి రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా కానుకగా సివిల్ సప్లై లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు రెండు జతల యూనిఫామ్ లు సివిల్ సప్లై ఆధ్వర్యంలో అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు ఆరెపల్లి సమ్మయ్య గుర్రపు నరసయ్య కట్కూరు శీను .కట్కూరి కుమారు. సురేష్ ఉన్న ఐలయ్య తదితరులు ఉన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



**పెద్దపల్లి, అక్టోబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈరోజు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి యొక్క ఇంటిని వద్ద కిరాణం లో అట్టి పిడియస్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు ఎస్ఐ రాజేష్ , సిబ్బంది తో కలిసి తనిఖీ నిర్వహించగా సుమారు 18 క్వింటాళ్ల పిడియస్ రైస్ స్వాధీన పరుచుకోవడం జరిగింది. తదుపరి విచారణ నిమిత్తం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగింది.

# తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ...

- ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలి..
- కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల



**కరీంనగర్ జిల్లా, అక్టోబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ పండుగ అని, బతుకమ్మ సంబురాలను వాడవాడన మహిళలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.గురువారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళామణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని ఆకాంక్షిం చారు. ప్రకృతి, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేకతను చాటుకుందని పేర్కొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది, ఇంటిల్లిపాదీ సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తూ అమ్మవారి స్వరూపమేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో పచ్చదనం, పాడిపంటలు, పశుసంపద, ప్రకృతి వనరులతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాలు సమష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ ఒక్క తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమన్నారు. మహిళలు, ప్రజలంతా బతుకమ్మ, దసరా ఉత్సవాలను గ్రామగ్రామాన వైభవంగా జరుపుకోవాలని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. బతుకమ్మల నిమజ్జనం సందర్భాంగా మహిళలు తగిన జాగ్రతలు పాటించాలని ఆయన సూచించారు.

# చిలుక్కోయలపాడులో ఘనంగా సద్దుల బతుకమ్మ

- నేటితో ముగియనున్న బతుకమ్మ సంబరాలు





**మహబూబాబాద్/సీరోల్, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** చిలుక్కోయాలపాడులో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు జరిగాయి. అదేవిధంగానేటితో ముగియనున్న ఉత్సవాలు ఆశ్వయుజ మాసంలో తొమ్మిదవ రోజైన దుర్గాష్టమి నాడు బతుకమ్మను 'సద్దుల బతుకమ్మ'గా జరుపుకొంటారు. దీన్ని 'పెద్ద బతుకమ్మ' అని కూడా పిలుస్తారు. ఈ రోజున తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ.. ఇలా రెండు బతుకమ్మలను పేర్చి.. హెూరెత్తే ఉయ్యాల పాటలతో మహిళలంతా ఎంతో వైభవంగా బతుకమ్మ ఆట ఆడుకుంటారు. ఈ రోజున పెరుగన్నం, చిత్రాన్నం, పులిహెూర, కొబ్బరిపొడి, నువ్వులపొడి.. ఇలా ఐదు రకాల సద్దులను అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆట పూర్తయిన అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేస్తారు.

# ఫ్యామిలీ డిజిటల్ సర్వే వివరాలను పకడ్బందీగా ఆన్‌లైన్ ఎంట్రీ చేయాలి

- పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, అక్టోబర్ -09 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో కుటుంబ కార్డుల జారీ కోసం నిర్వహించిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు వివరాలను ఆన్ లైన్ లో పకడ్బందీగా ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పెద్దపల్లి మున్సిపల్ నూతన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ప్లాట్ల ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ వివరాలు, ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలట్ ప్రాజెక్ట్ ఆన్ లైన్ ఎంట్రీ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఖాళీ స్థలాల క్రమబద్ధీకరణ కోసం వచ్చిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రెవెన్యూ నీటిపారుదల శాఖ ,టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో అర్హులైన లేఔట్, ఓపెన్ ప్లాట్ లక్ క్రమబద్ధీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని , సంబంధిత దరఖాస్తుదారులతో ఫోన్ ద్వారా గాని లేదా నేరుగా సంప్రదించి ఎల్.ఆర్ఎ.స్ క్రమ బద్ధీకరణ త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు ప్రాంతాలలో నిర్వహించిన సర్వే వివరాలను ఆన్ లైన్ ఎంట్రీ పకడ్బందీగా ఎటువంటి పొరపాట్లు జరగకుండా చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్ , అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసిపిని కలిసిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం



**ఖమ్మం, అక్టోబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** గత రెండు రోజులు క్రితం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు పై ఓ జర్నలిస్టు యూనియన్ కు చెందిన కొందరు వ్యక్తులు ఖమ్మం ఎసిపి రమణమూర్తికి సత్య దూరమైన ఫిర్యాదు చేశారు.సమాచారం తెలుసుకున్న టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి , జాతీయ నాయకులు వి. సాంబశివరావు ల తో కూడిన 70 మంది జర్నలిస్టుల బృందం గురువారం వాస్తవాలతో కూడిన వినతి పత్రాన్ని ఏసిపి రమణమూర్తి కి అందజేశారు. 320 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రావాలన్న యోచనలో యూనియన్లకు అతీతంగా కలిసి పనిచేసినప్పుడే అది సాధ్యమవుతుందని, చిన్న చిన్న అంశాలను పరిగణంలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని, సమిష్టిగా కలిసి ఇరు వర్గాలు పని చేసుకోవాలని ఏసిపి రమణమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ టీవీ బ్యూరో ఇంచార్జ్ మందుల ఉపేందర్, ఆర్ టీవీ బ్యూరో ఇంచార్జ్ ఉదయ్, ప్రైమ్ 9 బ్యూరో రజనీకాంత్, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచం పంపిణీ కార్యక్రమం...



**మానకొండూర్, అక్టోబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గ ప్రజా భవన్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకుల పంపిణీ కార్యక్రమం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సేఫ్టీ మోకుల పనితీరుపై గీత కార్మికులకు అవగాహన కల్పించిన ట్రేట్కనర్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది మానకొండూరు నియోజకవర్గంలో కూడా ప్రతి గీత కార్మికునికి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నారు ప్రభుత్వము గీత కార్మికుల శ్రేయస్సు కోసం వారి భద్రత కోసం కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేస్తుంది ప్రతి గీత కార్మికుడు చెట్టు ఎక్కే ముందు తప్పకుండా కాటమయ్య రక్షణ కవచం ధరించుకొని చెట్లు ఎక్కాలని కోరారు ఈ రక్షణ కవచం వాడటం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచనాలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంది గీత కార్మికుల కోసం కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేయడానికి కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో మార్కండేయ దేవాలయం చౌరస్తా హైమాస్ట్ లైట్ల ప్రారంభం



**గంగాధర,అక్టోబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో మార్కండే దేవాలయం చౌరస్తా పరిధిలోని ప్రజల సౌకర్యార్థం హైమాస్ట్ లైట్లను ప్రజలతో కలసి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కోసం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారం తోహైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది, ఏ ఎం సి డైరెక్టర్, చిందం శ్రీధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి చిప్ప చక్రపాణి, దూస రాజు , అన్నల్ దాస్ శ్రీనివాస్,కోలిపాక రాజు,కొలకని గణేష్, దోమకొండి లక్ష్మీనారాయణ కొద్దవేని కొండవేని మల్లికార్జున్, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**చిట్యాల, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. ఎస్పీ అడవి ముత్తారం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పని తీరు తెలుసుకుని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పోలీసులు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పిఎస్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి మహేంద్ర కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయిపై, పేకాట పై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. మండలంలో మావోయిస్టులు ఎలాంటి చర్యలకు దిగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్లోని రికార్డులను ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జున రావు, స్థానిక ఎస్ఐ మహేంద్ర కుమార్, సీసీ ఫసియొద్దీన్, పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీ దొంగను రిమాండ్‌కు తరలించిన పోలీసులు




**మొగుళ్లపల్లి, అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలో ట్రాక్టర్ కు చెందిన ట్రాలీని దొంగిలించిన వ్యక్తిని పట్టుకుని రిమాండ్ కు తరలించిన మొగుళ్లపల్లి పోలీసులు. ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు చిట్యాల సర్కిల్ ఇన్స్ ఫెక్టర్ మల్లేశం అందించిన సమాచారం మేరకు. మొగుళ్లపల్లి మండలంలో. ఎనిమిది నెలల క్రితం గణేష్ పల్లికి చెందిన రైతు మల్యాల రాజ్ నారాయణ. TS 24 H 4728 నెంబర్ గల ట్రాక్టర్ కు చెందిన ట్రాలీని పెద్ద కొమిటిపల్లి గ్రామ శివారులోని తన పంట పొలం సమీపంలో వ్యవసాయ అవసర నిమిత్తం ఉంచగా ట్రాలీ కనిపించకుండా పోయిందని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కావడం జరిగిందని. మంగళవారం రోజున మొగుళ్లపల్లి ఎస్సై అశోక్ తన సిబ్బందితో కలసి కొరికిశాల గ్రామ శివారులో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా మండలంలోని బద్ధంపల్లికి చెందిన యాళ్ల చిరంజీవి తన ట్రాక్టర్ ట్రాలీ కి సంబందించిన వాహన ధ్రువ పత్రాలు తన దగ్గర లేకపోవడంతో పోలీసులు యాళ్ల చిరంజీవి విచారణ చేయగా. గణేష్ పల్లి కి చెందిన రైతుదే ట్రాలీ అని. దొంగతనం నేనే చేసానంటూ నిజాన్ని ఒప్పుకోవడం జరిగిందని ట్రాలీని స్వాధీనం చేసుకొని అతనిని జిల్లా మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచి నేరస్థుడిని రిమాండ్ కు పంపించడం జరిగిందని. వాహన తనిఖీల్లో ట్రాలీ ని పట్టుకుని కేసును చేదించిన మొగుళ్లపల్లి ఎస్సై ని సిబ్బందిని సీఐ అభినదించారు. సీఐ మాట్లాడుతూ. గ్రామాల్లో దొంగతనం, గంజాయి, గుడుంబా చట్టానికి వ్యతిరేకంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్న మా పోలీసులకు సకాలంలో వివరాలు ప్రజలు అందిస్తే నేరం చేసిన వారిని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ అన్నారు.సమావేశంలో మొగుళ్లపల్లి ఎస్సై బొరగాల అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్



**చిట్యాల, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వెనకాల స్మశాన వాటిక దగ్గర ఉన్నటువంటి బోడు నుండి... సర్వేనెంబర్ 63 ప్రభుత్వ సీలింగ్ భూమి లో ఉన్నటువంటి అక్రమంగా మొరాన్ని మట్టిని తరలిస్తున్న చూసి చూడనట్టుగా వ్యవహారిస్తున్న రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం సహజ వనరులను కాపాడుకునే బాధ్యత అందరి పైన ఉన్నది సహజంగా ఉన్నటువంటి సంపదను తరలించడం అనేది అక్రమ దందా సహజ వనరులు కనుక అంతరించిపోతే మానవ మనుగడకు ప్రమాదం ఉండే అవకాశాలున్నాయి. తక్షణమే మైనింగ్ అధికారులు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సహజ వనరులను కాపాడాలని లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## తొర్రూరులోని పెద్ద చెరువు వద్ద అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

● సద్దుల బతుకమ్మ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద సద్దుల బతుకమ్మ సందర్భంగా తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ సంస్కృతి సాంప్రయాలకు ప్రతికైనా సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్ని అంటాయి, గౌరమ్మను పూజించి స్థానిక ఆడపడుచులతో కలసి, ఆటపాటలు చేస్తూ సంబ్బారాలల్లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూపండుగలో ఉన్న ఆత్మీయ అనుబంధం భవిష్యత్ తరాలకు బతుకమ్మ గొప్పతనాన్ని అందించవలసిన బాధ్యత మన అందరిపైన ఉందన్నార కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని, మహిళలను విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు బిజ్జల అనిల్, దొంగరి శంకర్, బుసాని రాము, గజానంద్, శ్రవణ్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, సీనియర్ నాయకులు నిరంజని రెడ్డి, హనుమాండ్ల తిరుపతి రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేష్, కృపాకర్ రాజ్, మహిళా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## కరీంనగర్ సీపీ రిలీవ్.. కొత్తగా వచ్చేది ఎవరో...



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం రిలీవ్ చేసింది. వారిని ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలతో కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి విధుల నుంచి రిలీవ్ అయ్యారు. కరీంనగర్ సీపీగా బాధ్యతలు చేపట్టిన నుంచి ఆయన తన మార్క్ చూపించారు. కాగా ఆయనను ప్రభుత్వం రిలీవ్ చేయడంతో నూతన సీపీ ఎవరనే విషయం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# ప్రకృతిని దేవతగా కొలిచే సంస్కృతి తెలంగాణది...

● గౌరమ్మ, దుర్గమ్మ దీవెనలతో కరీంనగర్ ప్రజలు సుభిక్షంగా ఉండాలి..



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 10 (పిసీడబ్ల్యూ న్యూస్):** సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మహాలక్ష్మి నగర్ కాలనీ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ఆడపడుచులకు, ప్రజలకు కోమటిరెడ్డి సద్దుల బతుకమ్మ, విజయదశమి దసరా శుభాకాంక్షలను తెలిపారు. బతుకమ్మ, గౌరమ్మ, దుర్గామాతల దీవెనలతో కరీంనగర్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ, దసరా పండుగలను ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టిన అంశాన్నీ గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు బతుకమ్మ, దసరా వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు.



# కొంచెం కష్టంగా...! కొంచెం ఇష్టంగా...!!! సాగిన సద్దుల బతుకమ్మ సంబరాలు

● అకాల వర్షం, స్తంభించిన విద్యుత్

● ఎనిమిది తర్వాత అదరగొట్టిన సద్దుల బతుకమ్మ సంబరాలు...



**బయ్యారం, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ ప్రతినిధి):**బతుకమ్మ పండుగ చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ బయ్యారం మండల కేంద్ర మరియు ఇతర గ్రామాల మహిళా భక్తులను కొంత వరకు నిరాశ పరిచింది. అ కాలంగా వచ్చిన వర్షం కారణం ఒకటైతే విద్యుత్ స్తంభన మరొక కారణంగా మిగిలింది. మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆటపాటతో పోయిరా బతుకమ్మ... మళ్ళీరా బతుకమ్మ.. అని పాడుకునే, కొలుచుకునే భక్తులు నిష్టతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను మొక్కి తమ కోరికలను వెల్లడించే సమయంలో ప్రకృతి సహకరించక పొగ విద్యుత్ స్తంభన వల్ల మహిళా భక్తులు తమ నిష్ఠిరాన్ని తీవ్రంగా వ్యక్తపరిచారు. చివరకు కొంత ఉపశమనం విద్యుత్ సరఫరా కావడం వల్ల మండల కేంద్రంలో కొన్ని ప్రాంతాలలో ఊరట లభించింది.. ఎక్కువ జనసాంద్రత ఉన్న రంగాపురం ముత్యాలమ్మ, కోదండ రామచంద్రస్వామి దేవస్థానం, మరియు ఇతర గ్రామ లలో విద్యుత్ స్తంభంన ఎక్కువ కావడం వల్ల మహిళా భక్తులు నిరుత్సాహానికి గురయ్యారు.మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ , శివాలయం, కొత్తపేట, ఇతర గ్రామ పంచాయతీల పరిధిలలో ఉన్న దుర్గ మాత స్టేజిల వద్ద మహిళా భక్తులు ఉత్సాహంతో బతుకమ్మ ఆటపాటలతో చివరిసారిగా తమ నృత్యంతో ఆ గౌరీ దేవిని ప్రార్థించుకుంటూ, తమ కోరికలను వెల్లబుచ్చుకుంటూ అలరించారు.

# మహాశక్తి ఆలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

● భవానీ శరణు ఘోషతో మారుమ్రోగిన అమ్మవార్ల ఆలయం

● 8వ రోజు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహాదుర్గా అమ్మవారి దర్శనం

● భక్తుల తాకిడితో కిక్కిరిసిపోయిన ఆలయ ప్రాంగణం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం( ఎనిమిదోవ రోజు) అమ్మవారు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహాదుర్గగా దర్శనమిచ్చారు. దేవీ దర్శనం కోసం ఉదయం నుంచి సాయంత్రం దాకా భక్తుల ఆలయానికి పోటెత్తారు. భవానీ మాత శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. నవరాత్రి ఉత్సవాలు ముగింపుకు మరో రోజు మాత్రమే మిగిలి ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి తో పాటు కరీంనగర్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రతిమ పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక సద్దుల బతుకమ్మ సందర్భంగా మహాశక్తి ఆలయంలో మహిళలు, యువత ఆట పాటలతో సందడి చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బతుకమ్మ పాటలతో అలరించారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా కనువిందు చేశాయి.

## తాడూరి ప్రవీణ్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

**గంగాధర, అక్టోబర్ 10 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వద్యారం గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండగ సంబరాలను బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు తాడురి ప్రవీణ్ మరియు కొక్కుల తిరుపతి అశోక్, నాగరాజు, మల్లేశం, ఎల్లయ్య, మాస బోయిన తిరుపతి, సంతోష్, ఉపేందర్, రాకేష్, తేలు లక్ష్మయ్య, శ్రీనివాస్ మాధవచారి గ్రామ ప్రజలందరు పాల్గొన్నారు.



## బిసి చైర్మన్‌ను కలిసిన జ్ఞాన ప్రచార సభ పౌండర్ నల్ల బాబు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆక్టోబర్ 10(పిసి డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మి రంగు గార్లను జ్ఞాన ప్రచార సభ పౌండర్ నల్లబాబు ఆధ్వ ర్యంలో బి సి కమిషన్ కార్యాలయంలో కలిసి మహాత్మా జ్యోతి రావు పూలె ఫోటో బహుకరించడం జరిగింది. నల్ల బాబు మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావ్ పూలే భవన్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే నిలువెత్తు విగ్రహాన్ని నెలకొల్పే విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ కు జ్ఞాన ప్రచారసభ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని పిసిడబ్ల్యూ న్యూస్‌కు తెలుపడం జరిగింది.

## దుర్గాదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు..

- మండపాలను పరిశీలించిన ఎస్సై తిరుపతి







**బయ్యారం, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):**బయ్యారం మండల వ్యాప్తంగా దుర్గా నవరాత్రులు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్న సందర్భంలో ఎనిమిదవ రోజు అష్టమి ఈ అష్టమి దుర్గాష్టమిగా అమ్మవారి నక్షత్రంగా చెప్పబడే రోజు. అమ్మవారు కనికరించే రోజుగా చెప్పబడే రోజు.. దుర్గాష్టమి సందర్భంగా మండల కేంద్రంతో సహా వివిధ గ్రామాలలో దుర్గాష్టమి మరియు సద్దుల బతుకమ్మ సంబరాలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఎస్సై తిరుపతి మండల వ్యాప్తంగా ఉన్న దుర్గామాత స్టేజీలను సందర్శించి, పరిశీలించి తగు సూచనలు భక్తులకు తెలిపారు. సద్దుల బతుకమ్మ ఆటపాట సందర్భంలో విపత్కర పరిస్థితులు ఎదురు కాకుండా వివిధ గ్రామాలలో పోలీస్ అధికారులను పట్టిష్టపరిచారు. చెరువులు ,కుంటలు ,వాగుల వద్ద బందోబస్తు నిర్వహించారు.

## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన నగర సిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 10(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మహిళ సోదరీ సోదరీమణులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన నగర సిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ బారి, అదేవిధంగా బతుకమ్మ పండుగ ఆశ్వయోజ శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజులు జరుపుకుంటారు, తెలంగాణ సాంప్రదాయాలు ఆచారాలు సాంస్కృతిని చాటి చెప్పే ప్రాచీన పండగ బతుకమ్మ పండుగ, అదేవిధంగా చిన్న పెద్ద బేధం లేకుండా అందరు కలిసిమెలిసి జరుపుకునే పండుగ , తెలంగాణ సాంస్కృతి కనిపెట్టే విధంగా రాష్ట్రమంతటా అంగర వైభవంగా జరుపుకునే పండగ, తొలి రోజు ఎంగిలిపువ్వ బతుకమ్మ ప్రారంభించి సద్దుల బతుకమ్మతో ముగిస్తారు, తెలంగాణ రాష్ట్రం అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగని అన్నారు.



# 'స్వేచ్ఛగా ఆడు, ప్రతి బాల్ హిట్టింగ్ చెయ్యి'

## - రింకూ సింగ్‌కు కోచ్ గౌతమ్ గంభీర్ సలహా



మరో మ్యాచ్ మిగిలుండగానే బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను భారత్ 2-0తో కైవసం చేసుకుంది. ఢిల్లీ వేదికగా బుధవారం జరిగిన రెండో టీ20లో ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి 86 పరుగుల పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. పరుగుల పరంగా బంగ్లాదేశ్‌పై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 221 పరుగుల భారీస్కోర్ చేసింది. అయితే భారత్ ఓ దశలో 43 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన రింకూ సింగ్(53బీ 29 బంతుల్లో, 5 ఫోర్లు, 3 సిక్సర్లు).. యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి(74బీ 34 బంతుల్లో, 4 ఫోర్లు, 7 సిక్సర్లు)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 108 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఆఖర్లో హార్దిక్ పాండ్య (32బీ 19 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడటంతో భారత్ భారీ స్కోరు చేసింది. బంగ్లా బౌలర్లలో రిషద్ హొస్సేన్ మూడు, తస్కిన్ అహ్మద్, తంజీమ్ హసన్, ముస్తాఫిజుర్ తలో రెండు వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 135 పరుగులకే పరిమితమైంది. మహ్మదుల్లా(41బీ 39 బంతుల్లో, 3 సిక్సర్లు) మినహా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, నితీశ్ రెడ్డి చెరో రెండు వికెట్లు, అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ, మయాంక్ యాదవ్, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. కాగా, మ్యాచ్ అనంతరం రింకూ సింగ్ మాట్లాడాడు. ఒత్తిడిలో తాను గొప్ప ఇన్నింగ్స్ ఆడటానికి కారణం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ అని తెలిపాడు. వాళ్లు ఇచ్చిన సలహాతోనే ఇన్నింగ్స్ నిర్మించగలిగానని అన్నాడు. అయితే వారు చెప్పిన కేవలం ఒక్క మాటే అని రింకూ తెలిపాడు. 'స్వేచ్ఛగా ఆడు, ప్రతి బాల్ హిట్టింగ్ చెయ్యి' అని సూచించారని నయా ఫినిషర్ చెప్పాడు. "పరిస్థితులు ఎలా ఉన్నా నా ఆట నన్ను ఆడమని కోచ్, కెప్టెన్ చెప్పారు. జస్ట్.. ప్రతి బాట్ హిట్టింగ్ చెయ్యి అన్నారు. నా సామర్థ్యాన్ని విశ్వసిస్తూ ప్రతి బంతిని బాదాను. గంభీర్ భాయ్ నాకు ఈ స్వేచ్ఛను ఇచ్చాడు. నా బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎలాంటి క్లారిటీ ఉండదు. ఏ సమయంలో అయినా రావాల్సి ఉంటుంది. వికెట్లు త్వరగా పడిన సమయంలో నేను క్రీజులోకి వస్తే.. సింగిల్స్, డబుల్స్‌కు ట్రై చేస్తూ చెత్త బంతుల్ని బౌండరీలకు తరలిస్తా" "డెత్ ఓవర్లలో బ్యాటింగ్‌కు వస్తే బౌండరీలు, సిక్సర్లు బాదుతూ వీలైనంతగా ఎక్కువ పరుగులు చేయడానికి ప్రయత్నిస్తా. ఇక నాకెలాంటి ఆందోళన లేదు. మా టీమ్ ఆడే విధానం వల్ల మ్యాచ్ త్వరగా ముగుస్తుంది. గెలవడమే మాకు ముఖ్యం. ఇక రంజీ ట్రోఫీకి సన్నద్ధమయ్యే సమయం నాకు లేదు. అక్టోబర్ 12న ఆఖరి టీ20. కొన్ని రోజులే దొరుకుతున్నాయి. వైట్ బాల్ ఆడిన తర్వాత వెంటనే రెడ్ బాల్ క్రికెట్ ఆడటం అంత సులువుకాదు. లక్నోకు వెళ్లిన తర్వాత నెట్స్‌లో మరింతగా సాధన చేస్తాను. మూడు ఫార్మాట్లకు ఆడే సత్తా ఉంది. అవకాశం వస్తే నిరూపించుకుంటా" అని రింకూ సింగ్ పేర్కొన్నాడు.



# హ్యారీ బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు

ముల్తాన్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మొదటి ఇన్నింగ్స్‌లో బ్రూక్ విధ్వంసకర ట్రిపుల్ సెంచరీతో మెరిశాడు. ముల్తాన్ వికెట్‌పై పాక్ బౌలర్లకు బ్రూక్ చుక్కలు చూపించాడు. అతడని ఆపడం ఎవరి తరం కాలేదు. 310 బంతుల్లో 28 ఫోర్లు, 3 సిక్స్‌లతో బ్రూక్ తన తొలి ట్రిపుల్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. బ్రూక్ ప్రస్తుతం 305 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతడితో పాటు సీనియర్ ఆటగాడు జో రూట్(262) డబుల్ సెంచరీ సాధించాడు. రూట్‌తో కలిసి హ్యారీ బ్రూక్ నాలుగో వికెట్ 454 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఇంగ్లండ్ ప్రస్తుతం తొలి ఇన్నింగ్స్‌లో 147 ఓవర్లు ముగిసే సరికి 5 వికెట్ల నష్టానికి 795 పరుగులు చేసింది. ఇంగ్లండ్ ప్రస్తుతం 239 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ దాదాపుగా డ్రా అయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.

# బంగ్లాతో ఆఖరి టీ20లో ఆడేదెవరు?



టెస్టు సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. ఢిల్లీ వేదికగా బుధవారం జరిగిన రెండో టీ20లో ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి 86 పరుగుల పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పరుగుల పరంగా బంగ్లాదేశ్‌పై భారత్‌కు ఇదే అతిపెద్ద విజయం. ఇక మూడు టీ20ల సిరీస్‌లో మిగిలిన నామమాత్రపు ఆఖరి మ్యాచ్ హైదరాబాద్ వేదికగా శనివారం జరగనుంది. ఇప్పటికే టీ20 సిరీస్ గెలవడంతో బెంచ్ బలాన్ని పరీక్షించుకోవాలని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆఖరి టీ20లో భారత తుది జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. నిరాశపరిచిన ప్పటికీ బ్యాకప్ ఓపెనర్లు లేకపోవడంతో సంజు శాంసన్, అభిషేక్ శర్మను చివరి టీ20లోనూ కొనసాగించనున్నారు. రెండో టీ20లో సంచలన ప్రదర్శన చేసిన యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిను కూడా జట్టులో కంటిన్యూ చేయనున్నారు. అయితే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యకు విశ్రాంతి ఇవ్వాలని భావిస్తున్నారు. ఢిల్లీ మ్యాచ్‌లో హార్దిక్ కేవలం బ్యాటింగ్ మాత్రమే చేశాడు. అతనితో సూర్య బౌలింగ్ చేయించలేదు. కాగా, హార్దిక్ పాండ్య స్థానంలో స్పెషలిస్ట్ బ్యాటర్, తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ క్రమంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఆఖరి టీ20 మ్యాచ్‌లో ఇద్దరు తెలుగు ప్లేయర్లు భారత్ తరఫున బరిలోకి దిగనున్నారు. అలాగే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్థానంలో రవి బిష్ణోయ్ తిరిగి జట్టులోకి రానున్నాడు. మూడేళ్ల తర్వాత వరుణ్ భారత జట్టుకు ఎంపికవ్వడంతో తొలి రెండు మ్యాచ్‌ల్లో రవి బెంచ్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్‌కు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. దీంతో హర్షిత్ రాణా అరంగేట్రం చేయనున్నాడు. వాస్తవానికి శ్రీలంక సిరీస్ నుంచి బెంచ్‌కే పరిమితమవుతున్న హర్షిత్ ఇప్పటికే టీమిండియా జెర్సీ ధరించాల్సి ఉంది. కానీ ఈ కేకేఆర్ బౌలర్ హర్షిత్‌కు కెప్టెన్ సూర్య-కోచ్ గంభీర్ తుదిజట్టులో ఛాన్స్ ఇవ్వలేదు. ఉప్పల్ మ్యాచ్‌లోనూ హర్షిత్‌కు అవకాశం రాకపోతే.. ఈ కుర్రాడిని కేకేఆర్ రూ.4 కోట్లు తక్కువ ధరకే రిటైన్ చేసుకోవచ్చు. లేదంటే రూ.11 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది.బంగ్లాదేశ్‌తో ఆఖరి టీ20 ఆడే భారత జట్టు (అంచనా)సంజు శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ, రియాన్ పరాగ్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్/హర్షిత్ రాణా.భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, తిలక్ వర్మ, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి, మయాంక్ యాదవ్.

# రిటైర్మెంట్ ప్రకటించిన రఫెల్ నాదల్

టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ ఆటకు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన కెరీర్ ఆడిన నాదల్ గురువారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల ఈ స్పెయిన్ దిగ్గజం వచ్చే నెలలో జరిగే డేవిస్ కప్‌లో చివరిసారిగా బరిలోకి దిగి ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడు. రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించాడు. సోషల్ మీడియాలో వీడియోను పోస్ట్ చేసి రఫెల్ నాదల్ ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించాడు. "మీతో ఓ విషయాన్ని పంచుకోవడానికి వచ్చాను. ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్ అవుతున్నాను. గత కొన్నాళ్లు.. ముఖ్యంగా గత రెండేళ్లు కష్టతరంగా సాగాయి. నేను పరిమితులు లేకుండా ఆడానని నేను అనుకోవట్లేదు" అని రఫెల్ నాదల్ భావోద్వేగంతో పేర్కొన్నాడు. గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతున్న నాదల్ ఈ ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో మూడింట పాల్గొనలేదు. చివరగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగిన నాదల్ నిరాశపరిచాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో సెర్బియా స్టార్ జొకోవిచ్ చేతిలో ఓడి ఇంటిబాట పట్టాడు. కాగా, ఓవరాల్‌గా రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్స్ టైటిళ్లు సాధించాడు. 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్, రెండు సార్లు వింబుల్డన్, నాలుగు సార్లు యూఎస్ ఓపెన్, రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లలో ఛాంపియన్‌గా నిలిచాడు. అంతేగాక రఫెల్ నాదల్ 2008 ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్ తరఫున అనేక డేవిస్ కప్ విజయాలు, 90 ఏటీపీ టైటిళ్లు గెలిచాడు. బిగ్ త్రీలో..రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌లపై నాదల్ అద్భుత పోరాటంతో అపూర్వ విజయాలు సాధించాడు.



# 'బంగారం లాంటి మనసున్న మనిషి'.. టాటాకు రోహిత్ నివాళులు

పారిశ్రామిక దిగ్గజం, టాటా సన్స్ అధిపతి అయిన రతన్ టాటా ఇక లేరనే వార్త అందర్నీ దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. టాటా ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయనకు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు. అనారోగ్యం కారణంగా కన్నుమూసిన టాటా సేవల్ని, మేధస్సును కొనియాడుతూ సంతాపం తెలియజేస్తున్నారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ సైతం టాటాకు నివాళులు అర్పించాడు. ఆయనది బంగారం లాంటి మనసు అంటూ అని హిట్‌మ్యాన్ తెలిపాడు.'బంగారం లాంటి హృదయం గల మనిషి. సార్.. ఇతరుల జీవితాలను గొప్పగా మార్చాలని తపన పడిన మీరు ఎల్లకాలం ప్రజల గుండెల్లో నిలిచిపోతారు' అని ఎక్స్ వేదికగా రోహిత్ ఓ పోస్ట్ పెట్టాడు. టాటా గ్రూప్ చైర్ పర్సన్ అయిన రతన్ టాటా 86 ఏండ్ల వయసులో తుది శ్వాస విడిచారు. అనారోగ్యంతో ముంబైలోని క్యాండీ బ్రీచ్ దవాఖానలో చేరిన ఆయన.. గురువారం ఉదయం ఆ లోకాన్ని విడిచి వెళ్లారు.




# టెన్నిస్‌లో శిఖరం.. మట్టికోటలో మహారాజు.. రికార్డుల మొనగాడు

ప్రపంచ టెన్నిస్‌లో ఓ లెజెండరీ ఆటగాడి శకం ముగిసింది. ఇక ఆడలేనంటూ ఓ దిగ్గజం రాకెట్ పక్కన పడేశాడు. టెన్నిస్‌లో శిఖరంగా వెలుగొందిన అతడు మట్టికోటలో మహారాజుగా పేరొందాడు. 19 ఏండ్లకే తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో చరిత్ర సృష్టించిన అతడు.. గాయాలతో పోరాడి అలసిపోయి తనకు ప్రాణమైన ఆటకు అల్విదా పలికాడు. అతడే.. స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ అంతర్జాతీయ టెన్నిస్‌లో ఎన్నో చిరస్మరణీయ విజయాలు, గుర్తుండిపోయే పోరాటాలతో అభిమానుల గుండెల్లో నిలిచిన నాదల్ ప్రస్థానం సాగిందిలా..సరదాగా మొదలైన అతడి టెన్నిస్ ప్రయాణం ఆ తర్వాత ఈ ప్రపంచానికి ఓ యోధుడిని పరిచయం చేసింది.**మామయ్యే తొలి కోచ్,,,** పురుషుల టెన్నిస్‌లో నాదల్ ఓ దిగ్గజం కావడం వెనుక అతడి మామయ్య పాత్ర మరువ లేనిది. ఎందుకంటే ఆయనే రఫాకు తొలి గురువు మరి. నాదల్ ఆసక్తిని గమనించిన టోనీ నాదల్ అతడికి 2005 నుంచి 2017 వరకూ కోచింగ్ ఇచ్చాడు. ఫుట్‌బాలర్ అయిన మరో అం కుల్ మిగెల్ ఆంజెల్ నాదల్ కూడా రఫాకు మెలకువలు నేర్పేవాడు.



# వీడ్కోలు మిత్రమా..!

## రతన్ టాటా మాజీ ప్రేయసీ, బాలీవుడ్ నటీ సిమి గరెవాల్




దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణం యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. రతన్ టాటా మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రతన్ టాటా మరణం పట్ల ఆయన మాజీ ప్రేయసి, బాలీవుడ్ నటి సిమి గరెవాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ఇక లేరని అంటున్నారు. ఆ లోటు భరించడం చాలా కష్టం.. వీడ్కోలు మిత్రమా' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటి అయిన సిమి గరెవాల్ గతంలో రతన్ టాటాతో ప్రేమలో పడ్డారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రతన్ టాటాతో సన్నిహితంగా మెలిగినట్లు తెలిపారు. ఆ తర్వాత విడిపోయామని, అప్పటి నుంచి మంచి స్నేహితులుగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగు సార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో..చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించలేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు.

## ఓటీటీ ప్లాట్‌ఫాంపైకి

# వెట్టైయాన్



తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన చిత్రం వెట్టైయాన్. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. వెట్టైయాన్ మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా ఇప్పుడిక డిజిటల్ ప్లాట్‌ఫాంకు సంబంధించిన వార్త బయటకు వచ్చింది. వెట్టైయాన్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. అమెజాన్ ప్రైమ్ భారీ మొత్తానికి ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్ దక్కించుకున్నట్టు సమాచారం. అయితే ప్రీమియర్ తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. ఫహద్ ఫాసిల్, మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి కీలక పాత్రలు పోషించారు.లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ తెరకెక్కించారు. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు.. కానీ పోరంబోకులకు బాగా భద్రత ఉందంటూ బాధితురాలికి న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్న సన్నివేశాలతో షురూ అయిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.



## స్మోకింగ్ చేస్తూ కెమెరాకు

# చిక్కిన విష్ణుప్రియ

బిగబాస్ తెలుగు సీజన్ 8 అనుకున్న విధంగానే రోజుకో మలుపు తిరుగుతూ ఉంది. సెప్టెంబర్ 1న మొదలైన ఈ రియాలిటీ షోకు వచ్చిన 14 మందిలో ఆరుగురు ఎలిమినేట్ అయి ఇంటికి వెళ్లిపోయారు. ఆపై అంతకుముందు సీజన్‌లలో పాల్గొన్న వారు 8 మంది కొత్తగా వైల్డ్ కార్డ్ ద్వారా ఎంట్రీ ఇవ్వడంతో హౌజ్ ఇప్పుడు కంటెస్టెంట్స్‌తో కలకలలాడుతుంది. వాళ్లు రాగానే ఎలిమినేషన్ జరగడం రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం కూడా జరిగిపోయి మళ్లీ అంతా నార్మల్ గేమ్‌కు వచ్చారు. అయితే ముఖ్యంగా ఈ సమయంలోనే హౌజ్‌లోని మెంబర్స్ నడవడికను బిగ్‌బాస్ యావత్ రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతోంది. ఇక కంటెస్టెంట్స్ తమ ఓపికను,అలవాట్లను కంట్రోల్ చేసుకోలేక తమ వాస్తవ ప్రవర్తనతో అడ్డంగా బుక్ అవుతున్నారు. రెండు వారాల క్రితం ఇద్దరు మేల్, ఫిమేల్ కంటెస్టెంట్స్ మధ్య ఏదో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో రచ్చ కాగా తాజాగా విష్ణుప్రియ ఆ లిస్టులో చేరింది. ప్రస్తుతం ఈ సీజన్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్, ప్రజల్లో గుర్తింపు ఉన్న యాంకర్ విష్ణుప్రియ పొగ తాగుతూ కెమెరాలకు చిక్కింది. ఇటీవల హౌజ్‌లోకి వచ్చిన అనంతరం ఓ ఎపిసోడ్‌లో నిఖిల్ మణికంఠను అమాంతం ఎత్తుకెళ్లి స్విమ్మింగ్ పూల్ పడేస్తున్న సమయంలో బ్యాగ్రౌండ్‌లో ఉన్న స్మోకింగ్ జోన్‌లో విష్ణుప్రియ సిగరెట్ తాగుతూ కనిపించింది. అయితే, అక్కడున్నది సీత అని కొందరు డౌట్ పడినప్పటికీ ఆరోజు ఎపిసోడ్‌లో విష్ణుప్రియ ధరించిన బ్లాక్ అండ్ వైట్ బుల్లి గౌను బట్టి అక్కడున్నది విష్ణు ప్రియనే అని నిర్ధారణ చేస్తున్నారు.

# వార్-2కి తారక్ రెడీ

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్‌తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారట ఫిల్మ్ మేకర్స్. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. ఇంతకీ అదేంటంటే..వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్,





పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడిగా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.

## జనవరిలో సెట్స్‌పైకి

# మహేశ్‌బాబు సినిమా

మహేశ్‌బాబు కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఎస్–ఎస్ఎంబి29 ఇది ప్రచారంలో ఉంది. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమా గురించే సినీ ప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చిత్ర రచయిత విజయేంద్ర ప్రసాద్ తాజాగా ఎస్ఎస్ఎంబి29 షూటింగ్ గురించి మాట్లాడారు. 'మాస్టర్ క్లాస్ బై మిస్టర్ విజయేంద్ర ప్రసాద్' అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. జనవరి నుంచి మహేశ్ – రాజమౌళి మూవీ షూట్ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై సినీ ప్రియులు, ముఖ్యంగా మహేశ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించ నున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటి వరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేందప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మహేశ్ బాబు విభిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ఫిక్స్ అవకాశం ఉందని ప్రచారం.



# 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు నెగిటివ్ రివ్యూలు

## - ఆనాటి అనుభవాలను పంచుకున్న దీపికా పడుకొణె

బాలీవుడ్‌లో నా తొలి చిత్రం 'ఓం శాంతి ఓం' విడుదలైనప్పుడు, కొన్ని నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. అందులో ఒక రివ్యూ నన్నెంతో బాధించింది. నా పని నేను పూర్తిస్థాయిలో చేసేలా చేసింది. నా యాస, మాట తీరు, ప్రతిభ, సామర్థ్యాల గురించి అందులో చర్చించారు. ఆవిధంగా నన్ను నేను మార్చుకున్నానని బాలీవుడ్ నటి దీపికా పదుకొణె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇందులో తన కెరీర్ గురించి మాట్లాడారు. కెరీర్ ఆరంభంలోనే తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని చెప్పారు. ముఖ్యంగా తన తొలి సినిమా 'ఓం శాంతి ఓం' రిలీజ్ అయ్యాక.. అందులో తన మాట తీరు చూసి చాలామంది తీవ్ర విమర్శలు చేశారని చెప్పారు. ఆ సినిమాకు వచ్చిన రివ్యూలు చదివి.. తనని తాను ఎంతో మార్చుకున్నానని తెలిపారు.' నెగిటివ్ రివ్యూలు కూడా ఒక్కోసారి మనకు మంచే చేస్తాయి. దానిని మనం తీసుకునే విధానంలో ఉంటుంది' అని ఆమె చెప్పారు. షారుక్ ఖాన్ కథానాయకుడిగా నటించిన 'ఓం శాంతి ఓం'లో దీపిక పాత్రకు వేరే నటి డబ్బింగ్ చెప్పింది. దీపిక లుక్స్‌తో ఆ వాయిస్‌కు ఏమాత్రం పొంతన కుదరలేదని అప్పట్లో పలువురు విశ్లేషకులు పేర్కొన్నారు. 'ఐశ్వర్య' అనే కన్నడ చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసిన దీపికా పదుకొణె.. 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అనంతరం ఆమె బాలీవుడ్‌లోనే సెటిల్ అయ్యారు. అగ్ర, యువ హీరోల చిత్రాల్లో యాక్ట్ చేసి స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు. బాలీవుడ్ నటుడు రణ్‌వీర్‌సింగ్‌ను వివాహం చేసుకున్న ఆమె.. ఇటీవల పాపకు జన్మనిచ్చారు. ఆమె నటించిన 'సింగమ్ అగైన్' విడుదలకు సిద్ధంగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో దీపిక పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 1న ఇది విడుదల కానుంది.




## ప్రభాస్ సినిమాలో విలన్‌గా

# గోపీచంద్ కన్‌ఫర్మ్!

కథానాయకులు ప్రభాస్, గోపీచంద్‌ల స్నేహబంధం గురించి అందరికి తెలిసిందే. ముఖ్యంగా గోపీచంద్‌కు, ఆయన కెరీర్‌కు ప్రభాస్ ఎప్పుడు తన వంతు సహకారం అందిస్తుంటాడు. ప్రస్తుతం గోపీచంద్ విశ్వం అనే సినిమాలో నటించాడు. కావ్యథాపర్ హీరోయిన్‌గా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. పీపుల్స్‌మీడియా ఫ్యాక్టర్లీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు.కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌లో పాల్గొన్న గోపీచంద్‌కు.. 'మళ్లీ మీరు విలన్‌గా నటించే అవకాశం వుందా?' అని అడిగితే.. హీరోగా చాలా కంఫర్ట్‌గా వున్నానని ఇప్పట్లో అలాంటి వుద్దేశం లేదని చెప్పాడు, అయితే 'ఒకవేళ మీ స్నేహితుడు ప్రభాస్ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర వస్తే చేస్తారా' అన్నప్పుడు మాత్రం తప్పకుండా చేస్తాను. అలాంటి కథ కోసం మేమిద్దరం ఎదురుచూస్తున్నాం అని సమాధానమిచ్చాడు గోపీచంద్. కాగా ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్‌తో పాటు హను రాఘవపూడి చిత్రంలో ఫౌజీ అనే వర్కింగ్ టైటల్‌తో రూపొందుతున్న ఓ చిత్రంలో నటిస్తున్నాడు. ఇటీవల ఈ చిత్రం ఓ షెడ్యూల్‌ను కూడా పూర్తిచేసుకుంది.ఈ చిత్రంలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడిగా కనిపిస్తాడు. అయితే ఈ చిత్రంలో ఓ నెగెటివ్ రోల్‌కు గోపీచంద్‌ను అనుకున్నాడట దర్శకుడు. ఇటీవల గోపీచంద్‌కు హను రాఘవపూడి ఆ కథను కూడా నెరేషన్ ఇచ్చేశాడట.